**21T / 22T (A)**

# సాంఘికశాస్త్రం

**(తెలుగు మీడియం )**

**Part A and B**

**సమయం :3.15 గం** | **10వ తరగతి** | **మొత్తం మార్కులు :80**

---

**సూచనలు :**

1. ప్రశ్నపత్రాన్ని బాగా చదివి అవగాహన చేసుకోవాలి.
2. *మీకివ్వబడిన సమాధాన పత్రంలో పార్ట్-ఎ లో ఇవ్వబడిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.*
3. *మీకివ్వబడిన పటమును పార్ట్-ఏ జవాబు పత్రానికి జత చేయండి.*
4. పార్ట్-బి కి చెందిన ప్రశ్నలకు సమాధానాలు ప్రశ్నపత్రంలో సూచించిన స్థలంలో రాసి సమాధానపత్రానికి జతపరచండి
5. పార్ట్-ఎ లో మూడు సెక్షన్ లు I,II,III ఉన్నాయి.
6. *ప్రతి సెక్షన్ లో ఇచ్చిన సూచనలను పాటించి సమాధానాలు రాయాలి.*

.............................................................................................................

## పార్ట్ – ఎ

**సమయం: 2.45** గం | **మార్కులు 60**

**సెక్షన్ I** | **6X2 = 12 మార్కులు**

**సూచనలు :**

i. ఈ సెక్షన్ లో గ్రూప్-ఎ, గ్రూప్-బి అనే రెండు భాగాలున్నాయి
ii. ప్రతి గ్రూప్ లోని **ఆరు** ప్రశ్నల నుండి **మూడు** ప్రశ్నలకు సమాధానాలు రాయండి
iii. ప్రతి ప్రశ్నకు ఒకటి లేదా రెండు వాక్యాలలో సమాధానం రాయండి
iv. ప్రతి ప్రశ్నకు **2** మార్కులు.

.............................................................................................................

## గ్రూప్ A

1. భారతదేశంలో తక్కువ క్యాలరీల వినియోగానికి రెండు కారణాలు రాయండి ?
2. ఆర్థిక వ్యవస్థలోని రంగాలను వర్గీకరించండి
3. థార్ ఎడారి లక్షణాలు ఏమిటి?
4. మీ ప్రాంతంలో భూగర్భ జలాల పెరుగుదల కొరకు రెండు నినాదాలు తయారు చేయండి.
5. భూగోళం వేడెక్కడం వల్ల ఎలాంటి పరిణామాలు కలుగుతాయి?
6. లింగ నిష్పత్తి అంటే ఏమిటి?

## గ్రూప్ B

7. నెహ్రూ ప్రతిపాదించిన రెండు భూసంస్కరణలను వర్గీకరించండి.
8. పెద్దమనుషుల ఒప్పందం అమలు కాకపోవడం పై అసంతృప్తికి ప్రధాన కారణాలు ఏవి?
9. "ఏనేబ్లింగ్ యాక్ట్" ముఖ్య ఉద్దేశం ఏమి ?
10. మహాత్మాగాంధీ లో నీకు నచ్చిన గుణం ఏది? ఎందుకు?
11. నేటికి మహిళలు సమాన హక్కులు పొందలేక పోవడానికి కారణాలు ఏమిటి ?
12. నేటి పరిస్థితుల్లో యుద్ధాల నివారణ కొరకు రెండు సూచనలు రాయండి.

.......................................................................................................................

**సెక్షన్–II** 4X4 = 16 **మార్కులు**

**సూచనలు:**

i. ఈ సెక్షన్ లో మొత్తం ఎనిమిది ప్రశ్నలుంటాయి. ఏవైనా **నాలుగు** ప్రశ్నలకు సమాధానాలు
ii. రాయండి.
iii. ప్రతి ప్రశ్నకు 4 నుంచి 5 వాక్యాలలో సమాధానం రాయండి
iv. ప్రతి ప్రశ్నకు 4 మార్కులు.

13. ద్వీపకల్ప నదులు ఏవి? ఏదైనా ఒక దాని గురించి వివరించండి.

14. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పటిష్ట అమలుకు తగిన సూచనలు చేస్తూ సంబంధిత అధికారికి లేఖ రాయండి

15. తెలంగాణ పటం గీసి సరిహద్దులను గుర్తించండి

16. క్రింది పట్టికను పరిశీలించి a మరియు b ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

సాగునీటి కింద ఉన్న నికర విస్తీర్ణం - 2007 (లక్షల హెక్టార్లలో)

| ప్రాంతము | బావులు | కాలువలు | చెరువులు | ఇతరాలు |
|---|---|---|---|---|
| ఆంధ్ర | 5 | 13 | 2.5 | 2.5 |
| తెలంగాణ | 14 | 2.5 | 2 | 0.5 |

a. తెలంగాణాలో వేటి కింద సాగునీటి విస్తీర్ణం ఎక్కువగా ఉంది.

b. ఆంధ్రాలో కాలువల కింద సాగు విస్తీర్ణం తెలంగాణలో కంటే ఎంత ఎక్కువగా ఉంది?

17. సేంద్రియ వ్యవసాయం ప్రాముఖ్యత గురించి ప్రజలను చైతన్య పరచడానికి ఒక కరపత్రం తయారు చేయండి

18. మీ ప్రాంతంలో ఉపాధి అవకాశాలను మెరుగుపర్చుటకు నాలుగు చర్యలను సూచించండి

19. నేడు ప్రాంతీయ పార్టీల ప్రభావం పెరగడానికి కారణాలు రాయండి

20. నేడు భూసంస్కరణలు సక్రమంగా అమలు జరగడానికి కొన్ని సూచనలు రాయండి

## సెక్షన్–III 4X8 = 32 **మార్కులు**

**సూచనలు :**

i. ఈ సెక్షన్ లో గ్రూప్-ఎ మరియు గ్రూప్-బి అనే రెండు భాగాలున్నాయి.

ii. ప్రతి గ్రూప్ లో ఇచ్చిన 4 ప్రశ్నల నుండి **ఏవైనా రెండు** ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

iii. ప్రతి ప్రశ్నకు 8 -10 వాక్యాలలో సమాధానం రాయండి .

iv. ప్రతి ప్రశ్నకు 8 మార్కులు.

### గ్రూప్ A


21. శీతోష్ణస్థితి, వాతావరణాలను ప్రభావితం చేసే అంశాలు ఏవి ? వివరించండి.

22. ఈ క్రింది పేరాగ్రాఫ్ ను చదివి మీ అభిప్రాయాన్ని రాయండి.

ప్రస్తుతం భూగర్భ జలాలే ప్రజలకు ప్రధానమైన నీటి వనరుగా ఉన్నాయి. ఈ నీటిని అధికంగా తోడేస్తే దానితో సంబంధం ఉన్న ఇతర ప్రాంతాలు కూడా ప్రభావితం అవుతాయి .భవిష్యత్ తరాలకు అందాల్సిన నీటి నిల్వలను కూడా ఇది ప్రభావితం చేస్తుంది. కాబట్టి భూమి యజమానులకు తమకు ఇష్టం వచ్చినంతా నీటిని తీసుకునే హక్కును ఇవ్వలేం.

23. కింద ఇచ్చిన పై గ్రాఫ్ ను పరిశీలించి, విశ్లేషించండి .

స్థూల దేశీయోత్పత్తిలో వివిధ రంగాల వాటా



24. భారతదేశ పటంలో కింది వారిని గుర్తించండి. ( )

A. కెనరా తీరం B. మాల్వా పీఠభూమి

C. రాజమహల్ కొండలు D. ఒక హిమాలయ నది


**గ్రూప్ B**

25. పార్లమెంటరీ వ్యవస్థకు అధ్యక్ష తరహా వ్యవస్థ కు మధ్య గల తేడాలు రాయండి.

26. కింది పేరాగ్రాఫ్ చదివి వ్యాఖ్యానించండి.

1990 నుంచి ప్రపంచీకరణ నయా ఉదారవాదం అన్న పేర్లతో సంభవిస్తున్న ప్రపంచవ్యాప్త ఆర్థిక రాజకీయ మార్పుల వల్ల ఎటువంటి సదుపాయం లేని ప్రజలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి పేద రైతులు భూమిలేని కార్మికులు మహిళలు ఆవశ్యకత రంగంలో పనిచేస్తున్న పారిశ్రామిక కార్మికులు అందరికంటే తీవ్రంగా ప్రభావితం అయ్యారు.

27. ఈ పట్టికను విశ్లేషించండి .




28. ప్రపంచ పటంలో క్రింది వానిని గుర్తించండి. ( )

A. నాజిజం గల దేశం B. అలస్కా C. రష్యా D.జపాన్

# పార్ట్ - బి

**సమయం : 30 ని..లు** **మార్కులు : 20**

---

**సూచనలు :**

1. అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.
2. ప్రతి ప్రశ్నకు ఇవ్వబడిన నాలుగు సమాధానాలలో సరైన సమాధానం ఎన్నుకొని, దానిని సూచించు అక్షరమును (A,B,C,D) బ్రాకెట్లో పెద్ద అక్షరములలో (CAPITAL LETTER) రాయండి.
3. ప్రతి ప్రశ్నకు 1 మార్కు.
4. సమాధానాలు ప్రశ్నపత్రంలోనే వ్రాయండి.
5. దిద్దబడిన,కొట్టివేసి రాసిన లేదా చెరిపేసి రాసిన సమాధానాలకు మార్కులు ఇవ్వబడవు.

------------------------------------------------------------------------

1. దక్కన్ పీఠభూమి కి ఉత్తర సరిహద్దు ( )

   A. హిమాలయ పర్వతాలు B. సాత్పురా పర్వతాలు

   C. నీలగిరి పర్వతాలు D. తూర్పు కనుమలు

2. క్రింది వానిలో సుస్థిర అభివృద్ధికి సంబంధం లేనిది ( )

   A. పర్యావరణ శ్రద్ధ B. ప్రతి ఒక్కరికి నాణ్యమైన జీవితం

   C. అత్యధిక ఎరువుల వాడకం D. హేతుబద్ధంగా ప్లాస్టిక్ వాడటం

3. పెద్దవారిలో పోషకాహార స్థాయిని దీనిద్వారా లెక్కిస్తారు ( )

   A. నివసిస్తున్న ప్రాంతాన్ని బట్టి B. జాతీయ పోషకాహార సంస్థ సర్వేలు

   C. బరువును బట్టి D. శరీర బరువు సూచిక

4. మానవాభివృద్ధి సూచికలో హిమాచల్ ప్రదేశ్ మంచి స్థితిలో ఉండటానికి గల కారణం ( )

A. గ్రామీణ నేపథ్యం B. విద్యకు అత్యధిక నిధులు కేటాయింపు

C. తక్కువ జన సాంద్రత D. అత్యధిక ప్రభుత్వ ఆదాయం

5. ఈ క్రింది వానిలో వ్యవస్థీకృత రంగానికి చెందనది ( )

A. ఉద్యోగ భద్రత B. నిర్ధారిత పనిగంటలు

C. శ్రమ దోపిడి D. వేతనంతో కూడిన సెలవు

6. క్రింది వానిలో అంతిమ వస్తువు కానిది ( )

A. కారు B. పిండి C. దోశ D.కుర్చీ

7. ఆరావళి పర్వతాల వర్షచ్ఛాయా ప్రాంతం ( )

A. చోట నాగపూర్ పీఠభూమి B.థార్ ఎడారి

C. మాల్వా పీఠభూమి D.వింధ్య పర్వతాలు

8. ఇది శీతోష్ణస్థితిని ప్రభావితం చేయదు ( )

A. రేఖాంశం B. అక్షాంశం C. ఉపరితల గాలి ప్రభావం D. భౌగోళిక స్వరూపం

9. ఆహార భద్రత కల్పించుటకు ముఖ్యమైనది ( )

A. తలసరి ఆహార వినియోగాన్ని తగ్గించడం

B. వాణిజ్య పంటల అధిక ఉత్పత్తి

C. అవసరమైనంత ఆహారధాన్యాల ఉత్పత్తి

D. తలసరి ఆహార ధాన్యాల లభ్యత తగ్గించటం

10. పశ్చిమ తీరంలో గల తీర ప్రాంతం పేరు ( )

A. సర్కార్ తీరం B. కెనరా తీరం C. కోరమాండల్ తీరం D. ఉత్కల్ తీరం

11. క్రిప్స్ దౌత్యం విఫలమైన తర్వాత ప్రారంభమైనది ( )

A. ద్విజాతి సిద్ధాంతం B. విభజించు పాలించు

C. క్విట్ ఇండియా ఉద్యమం D. ప్రత్యక్ష కార్యాచరణ దినం

12. మార్షల్ ప్రణాళిక దేనికోసం రూపొందించబడింది ( )

A. ఐక్య రాజ్య సమితి స్థాపనకు

B. నానాజాతి సమితి స్థాపనకు

C. యు. ఎస్. ఎస్.ఆర్. ఆర్థిక పునరుద్ధరణకు

D. జర్మనీ మరియు జపాను ఆర్థిక పునరుద్ధరణకు

13. జాతి పునరుద్దరణ సాధించుటకు ఫాసిజం దీనిని ఉపయోగించింది ( )

A. ప్రజాస్వామ్యం B. సమానత్వం C. రాజకీయ హింస D.స్వేచ్ఛ

14. రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్ పత్రాలు పరిశీలన చేయు అధికారి ( )

A. రిటర్నింగ్ అధికారి B. జిల్లా కలెక్టర్

C. ప్రిసైడింగ్ అధికారి D. రాష్ట్ర ఎన్నికల కమిషనర్

15. అధ్యక్ష తరహా ప్రభుత్వంలో కార్యనిర్వాహక వర్గానికి అధిపతి ( )

A. ప్రధానమంత్రి B. అధ్యక్షుడు C. స్పీకర్ D. రక్షణ మంత్రి

16. భారత రాజ్యాంగంలోని నిబంధన 356 దేనికి సంబంధించినది ( )

A. జాతీయ అత్యవసర పరిస్థితి B. ఆర్థిక అత్యవసర పరిస్థితి

C. రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన D. కేంద్రం లో రాష్ట్రపతి పాలన

17. 1970 చివరి కాలంలో మైరా పైబీ ఉద్యమం మొదలవడానికి కారణం ( )

A. మహిళలపై వేధింపులు తగ్గడం

B. మణిపూర్ స్వాతంత్ర్యం సాధన కొరకు

C. తాగి బజార్లో గొడవ చేయకుండా నివారించడం

D. మానవ హక్కులను కాపాడటం

18. ప్రత్యక్ష కార్యాచరణ దినం ప్రధాన ఉద్దేశం ( )

A. శాసనసభల్లో ఎక్కువ సీట్ల కోసం B. పాకిస్తాన్ సాధించడం

C. భారత దేశానికి స్వాతంత్రం సాధించటం D. జమీందార్ల హక్కుల సాధన కోసం

19. మొదటి పంచవర్ష ప్రణాళిక దేనికి ప్రాధాన్యత ఇచ్చింది ( )

A. పరిశ్రమలు B. వ్యవసాయం C. సేవలు D. రవాణా

20. 'ఆపరేషన్ బర్గా' ముఖ్య ఉద్దేశం ( )

A. భూస్వాముల హక్కులు కాపాడుట B. పశ్చిమ బెంగాల్లో పన్నులు పెంచడం

C. కౌలుదార్లు హక్కులు కాపాడుట D. రిజర్వేషన్లు అమలు చేయడం